జేఎన్‌టీయూ క్రికెట్ జట్టు ఎంపిక



జట్టు సభ్యులతో అధికారులు

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూ సౌత్‌జోన్ క్రికెట్ జట్టును సోమవారం అధికారులు ఎంపిక చేశారు. తీగల కృష్ణారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల క్రికెట్ మైదానంలో జరిగిన ఎంపిక కార్యక్రమంలో 165 మంది వివిధ కళాశాలల నుంచి పాల్గొన్నారు. వీరిలో ప్రతిభ చూపిన వారిని తుది జట్టుకు ఎంపిక చేశారు. ఎంపికైన వారు డిసెంబర్ 17 నుంచి 27వ తేదీ వరకు చెన్నైలో జరగనున్న సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ క్రికెట్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. కార్యక్రమంలో వర్సిటీ క్రీడా కార్యదర్శి దిలీప్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

జేఎన్‌టీయూలో మరిన్ని ఆన్‌లైన్ కోర్సులు

కూకట్‌పల్లి: జేఎన్‌టీయూ పరిధిలోని అనుబంధ, గుర్తింపు పొందిన కళాశాలల్లో విద్యార్థులు మరికొన్ని ఆన్‌లైన్ కోర్సులు చేసేందుకు వీలు కల్పిస్తూ వర్సిటీ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. సోమవారం వీసీ డాక్టర్ టి.కిషన్‌కుమార్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన అకడమిక్ సెనెట్ సమావేశంలో పలు అంశాలపై సమీక్షించారు. ప్రస్తుతం రెగ్యులేషన్-25 ప్రకారం ఇంజినీరింగ్ విద్యార్థులు మూడో ఏడాది మొదటి సెమిస్టర్ నుంచి నాలుగో ఏడాది చివరి సెమిస్టర్ పూర్తయ్యేవరకు ప్రతి సెమిస్టర్‌లో ఒకటి లేదా రెండు ఆన్‌లైన్ కోర్సులు(ప్రొఫెషనల్ ఎలక్టివ్స్) చేయాల్సి ఉంది. దీనికి మరో మూడు కేటగిరీలను జత చేస్తూ వాల్యూ యాడెడ్, స్కిల్ డెవలప్‌మెంట్, ఓపెన్ ఎలక్టివ్స్‌లోనూ ఆన్‌లైన్ కోర్సులు చేయాలని నిబంధన కొత్తగా తీసుకొచ్చారు. ఆన్‌లైన్‌లో మంచి కోర్సులు అందుబాటులో ఉన్న నేపథ్యంలో విద్యార్థులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను మరింత మెరుగుపరిచే దిశగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కోర్సులు తప్పనిసరిగా చేయాల్సి ఉంటుందన్నారు. ఇప్పటివరకు ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాలల్లో ప్రొఫెసర్ల స్థాయి వరకు మాత్రమే ఇంటర్వ్యూలు నిర్వహించి ఎంపిక చేసేవారు. ఇకమీదట వారు నియమించుకునే సీనియర్ ప్రొఫెసర్లకు కూడా జేఎన్‌టీయూ ఇంటర్వ్యూలు నిర్వహించాలని నిర్ణయించారు.

జేఎన్‌టీయూ క్రికెట్ జట్టు ఎంపిక



క్రికెట్ జట్టు ఎంపికకు హాజరైన క్రీడాకారులు

బాలానగర్: జేఎన్‌టీయూ పురుషుల క్రికెట్ జట్టు ఎంపిక ప్రక్రియ సోమవారం తీగల కృష్ణారెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ క్రికెట్ మైదానంలో జరిగింది. ప్రతిభ ఆధారంగా ఎంపికైన క్రీడాకారులు డిసెంబర్ 17 నుంచి 27 వరకు చెన్నైలోని అన్నా విశ్వ విద్యాలయంలో జరగనున్న సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ క్రికెట్ చాంపియన్‌షిప్‌లో జేఎన్‌టీయూ తరపున ప్రాతినిధ్యం వహిస్తారు. ఈ ఎంపిక ప్రక్రియలో వివిధ కశాశాలలకు చెందిన 165 మంది క్రీడాకారులు పాల్గొని తమ నైపుణ్యాలను ప్రదర్శించారు. వర్సిటీ స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ ప్రొఫెసర్ ఎన్.ఎస్. దిలీప్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ నల్లగొండ అశోక్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం నిర్వహించారు